నవభూమి
జిల్లా అనుబంధం
01 ఫిబ్రవరి,2025 శనివారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in

## ఏపీ మాజీ సీఎంను కలిసిన
# దెందులూరు మాజీ ఎమ్మెల్యే





**దెందులూరు .జనవరి 31 నవభూమి** ఎంత మంది ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ఎంతమంది స్వార్థం కోసం పార్టీని వీడిన మాట తప్పని మడమ తిప్పని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మన ఆంధ్రప్రదేశ్లో అన్ని రకాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందించగలిగిన ఏకైక నిజమైన నాయకుడు రాబోయే కాలంలో నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి కాగలిగిన వైసిపి అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆయన అడుగుజాడల్లోనే ఎప్పటికీ నడుస్తానని టిడిపి అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.లండన్ లో గురువారం దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం బోకేను అందజేశారు.దెందులూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితులను వివరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు చింతామనేని చేస్తున్న అసత్య ప్రచారం అక్రమ కేసులు తదితర వాటిపై అబ్బయ్య చౌదరి జగన్ కు తెలియపరిచారు.

## ఫీజు పోరు'ను
# విజయవంతం చేయండి

- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు
- 5న అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి ర్యాలీ
- కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

**అనంతపురం,జనవరి 31 నవభూమి** కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'ఫీజు పోరు'ను విజయవంతం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 'ఫీజు పోరు'కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిపోతే వైఎస్ జగన్ సీఎం కాగానే ఆ బకాయిలను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. లేకపోతే పరీక్షలకు సైతం అనుమతించేది లేదని తేల్చి చెబుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. కొన్ని చోట్ల ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.3900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10.30 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ఫీజుపోరు'లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఫిబ్రవరి 7న ఛలో హైరాబాద్‌ను
# విజయవంతం చేయండి




**ఎమ్మిగనూరు, జనవరి 31 నవభూమి:** ఫిబ్రవరి ఏడవ తారీఖున చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.సుప్రీం కోర్టు తీర్పు అనంతరం కూడా ఎస్సీ వర్గీకరణ అమలుపై మాట తప్పి , మాలల లకు వంత పాడుతూ మాదిగల సహనాన్ని పరీక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డప్పులు వేల గొంతుల ప్రపంచ అతిపెద్ద మాదిగల సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కడిమెట్ల గిడ్డయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ , టి ఆంజినేయులు మాదిగ , మాదిగ విధ్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు అజయ్ మాదిగ , కడిమెట్ల ప్రభుధాస్ పిలుపునిచ్చారు .ముప్పై సంవత్సరాల సుదీర్ఘ వర్గీకరణ పోరాటంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి , మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలితంగా వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందన్న సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో కమీషన్ వేసి , అమలు పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తెలుగు రాష్ట్రాల మాదిగలు , ఇతర ప్రజాస్వామిక వాదులు సంయుక్తంగా నిర్వహిస్తున్న లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం నభూతో నభవిష్యతి అన్న విధంగా జరగబోతోందని , ప్రతి మాదిగ , ప్రతి మాదిగ ఉధ్యోగి చంకన డప్పులు వేసుకొని హైదరాబాదు తరలి రావాలని , పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా కందనాతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ని ఎన్నుకొన్నారు గ్రామ అధ్యక్షుడిగా కర్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవి , శేఖర్ , ఆనంద్ , మధు , మసలాం , సాగర్ , ఎల్లన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాశిపోగు యెహోను , కందనాతి మాదిగ విధ్యార్థులు , మాదిగ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు .

## పీవీకేకే ఐటీలో గేట్ ద్వారా కెరీర్
# అవకాశాలపై సెమినార్



## మూడు సెంట్లు ఇళ్ల స్థలం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం

### టిడిపి భాజపా కూటమి ప్రజల శ్రేయస్సుకు చర్యలు తీసుకుంటుంది

### బిజెపి దెందులూరు మండల అధ్యక్షుడు ఎం బుజ్జి గోపాల్




**దెందులూరు .జనవరి 31 నవభూమి** కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదప్రజలకు మూడు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం చాలా హర్షనీయమని బిజెపి దెందులూరు మండల అధ్యక్షులు మందూరి బుజ్జి గోపాల్ అన్నారు. గాలాయగూడెం గ్రామంలోని ఆయన నివాసములో భారతీయ జనతా పార్టీ మోర్చ నాయకులు తోట ఆంజనేయులు . గుజ్జుల బాబురావు తో కలిసి తన నివాసంలో మీడియా సమావేశంలో బుజ్జి గోపాల్ మాట్లాడుతూ సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో చెరువుగట్టు మీద పొలం గట్ల మీద ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవిస్తూ తీవ్ర ఇబ్బందులు అనుభవిస్తున్నారన్నారు. బిజెపి జనసేన టిడిపి కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి భవిష్యత్తు లక్ష్యంగా తీసుకున్న నిర్ణయం ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి శాశ్వతంగా మేలు జరుగుతుందన్నారు. మూడు సెంట్లు స్థలం మంజూరు పార్టీ పరంగా వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషంగా ఉందని బుజ్జి గోపాల్ హర్షం వ్యక్తం చేశారు

## మిల్లు బాబు.కృష్ణ ప్రసాద్‌లను సన్మానించిన టీడీపీ.జనసేన కూటమి సభ్యులు



**దెందులూరు జనవరి 31 నవభూమి** గోపన్న పాలెం గ్రామ అభివృద్ధికి సంక్షేమానికి వారి మంచితనం. సేవగుణం ప్రజలకు నిరంతరం సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే రామలక్ష్మణ లాంటి అన్నదమ్ములు దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). వారి తమ్ముడు. మాగంటి కృష్ణ ప్రసాద్ ల సేవలు ప్రశంసనీయమాని గోపన్న పాలెం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. గోపన్న పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు.తెలుగుదేశం పార్టీ నాయకులు మారగాని సత్యనారాయణ.ఏనుగు కేబుల్ శీను. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము.తెలుగు యువత నాయకులు బోర్రా చందు.బజారు గణేష్.పూజారి శ్రీనివాసరావు తో పాటు పలువురు అమెరికా నుండి 13 సంవత్సరాలు తరువాత భారతదేశం వచ్చిన సందర్భముగా మాగంటి కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి బోకే ను అందజేసి శుభకాంక్షలు తెలిపిన గోపన్నపాలెం తెలుగు దేశం.జనసేన.భాజాపా కూటమి నాయకులు.



### శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలకు

# ముమ్మరంగా ఏర్పాట్లు

◆ 4వ తేదీ నుండి గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



**దెందులూరు జనవరి 31 నవభూమి** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఆలయం చుట్టూ భారీ విద్యుత్ లైట్ అలంకరణలు చిత్ర విచిత్ర ఆకర్షణగా ఉండే బొమ్మలతోపాటు భక్తి పార్వస్యం కలిగేలా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీడితోపాటు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఫిబ్రవరి నాలుగో తేదీన ఉత్సవాల సందర్భంగా శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లిని మంగళవారం నాలుగో తేదీ పసుపుతో అలంకరణ చేయడం జరుగుతుందని ఐదో తేదీ బుధవారం నిమ్మకాయ కుంకుమలతో అర్చన అలంకరణ. గురువారం శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లిని విశేష అలంకరణ చేయడం జరుగుతుందని శుక్రవారం గాజులతో అలంకరణ శనివారం గంధంతో అలంకరణ. ఆదివారం నెమలి పెంఛన్లతో అలంకరణ సోమవారం రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ మంగళవారం గాలాయగూడెం గ్రామ దేవత గ్రామ పుట్టింటి చీరతో అలంకరణ. 12వ తేదీ ఆఖరి రోజు శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లికి రకరకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణతో జరుగుతుందని గాలాయగూడెం శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయం వద్ద రకరకాల విద్యుత్ కాంతులతో డిజిటల్ లైట్లను ఏర్పాటు చేశారు. శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ని వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకోనున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్రీ అచ్చుమ్మ







పేరంటాలమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు దెందులూరు పోలీసుల సహకారంతో పూర్తిస్థాయిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని గాలాయగూడెం శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు

### పీవీకేకే ఐటీలో గేట్ ద్వారా కెరీర్

# అవకాశాలపై సెమినార్

**అనంతపురం జనవరి 31 నవభూమి** స్థానిక రుద్రం పేట, పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురం లో నేడు సాంకేతిక విద్యలో ఉన్నత అవకాశాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో సీఎస్ఈ , సీఎస్జీ విభాగం , కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా "మెమరీ మెటీరియల్స్ ఫర్ ఇన్ఫర్మేషన్ స్టోరేజ్ %ఉ% కెరీర్ అపార్చునిటీస్ థ్రూ గేట్ అనే అంశం పై నిపుణుల ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ "ఈ సెషన్ ముఖ్యంగా ఆధునిక మెమొరీ మెటీరియల్స్ గురించి అవగాహన పెంచడం, గేట్ పరీక్షలో ఉత్తమ స్థాయి లో ఉత్తీర్ణత సాధించడం వల్ల విద్యార్థులకు ఉన్న కెరీర్ అవకాశాలుపై మార్గదర్శనం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా డా. రమేష్ కరుపన్నన్, ప్రిన్సిపాల్ రీసర్చ్ సైంటిస్ట్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఐఐఎస్సి బెంగళూరు విచ్చేసారని తెలిపారు.ప్రొఫెసర్ రమేష్ మట్లాడుతూ " గేట్ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనపరచుటకు మెమొరీ మెటీరియల్స్ ఎలా ఉపయోగపడతాయో, వాటి ఉపయోగాలు, పరిశ్రమల్లో వాటి పాత్ర గురించి విశ్లేషణాత్మకమైన వివరణ అందించారు. ఫేజ్-చేంజ్ మెమొరీ రెసిస్టివ్ ఫెరోఎలక్ట్రిక్ వంటి ఆధునిక మెమొరీ సాంకేతికతల పరిచయం, డేటా నిల్వ సాంకేతికతల తులనాత్మక విశ్లేషణ, నానోఎలక్ట్రానిక్స్ %ఉ% సెమీ కండక్టర్ మెమొరీలో పరిశోధనా అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×) ఉ% మెషీన్ లెర్నింగ్ (%మీ%) దృష్టిలో మెమొరీ టెక్నాలజీ భవిష్యత్తు, గేట్ ప్రిపరేషన్ స్ట్రాటజీస్, సబ్జెక్ట్ ఎంపిక, ఐ ఐ టి ఎన్ ఐ టి లాంటి ప్రముఖ సంస్థల్లో ఉన్న ఉన్నత విద్య అవకాశాలు లాంటి అనేక అంశాలను వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అందరికీ కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు తమ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. దిలీప్ వెంకట కుమార్, ధరణి, కన్వీనర్ డా.వీణ, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ వహీదా తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్‌టియూ కాకినాడ ఆధ్వర్యంలో ముగిసిన అంతర్ కళాశాల హ్యాండ్ బాలికల - బాలుర ఎంపికల పోటీలు

### ఎంపికైన బాల బాలికల హ్యాండ్ బాల్ సౌత్ జోన్ జట్లు

**దెందులూరు జనవరి 31నవభూమి** జె ఎన్ టి యు కాకినాడ ఆధ్వర్యంలో అంతర్ కళాశాల హ్యాండ్ బాలికల -బాలుర బాలికల విభాగాల్లో టోర్నమెంట్ ఎంపిక కార్యక్రమం దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని వేగవరం హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎం లావణ్య ఏవో కరుణానిధి ఆధ్వర్యంలో హేలాపూరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలో ప్రిన్సిపాల్ లావణ్య కళాశాల ఏవో కరుణానిధి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జేఎన్టీయూ కాకినాడ డాక్టర్ జి శ్యాం కుమార్. వ్యాయామ కళాశాల డాక్టర్ ఎస్ నతనియల్. డీఎస్డీవో బి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో బాలుర– బాలికల హ్యాండ్ బాల్ హోరాహోరి గా జరిగి ముగిశాయి. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ లావణ్య ఏవో కరుణానిధి మాట్లాడుతూ బాలికల జట్టుగా 16 మంది. బాలురు జట్టుగా 16 మంది మొత్తం 32 మంది తమిళనాడులోని సెల్వంలో ని పెరియార్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి (ఆంధ్రప్రదేశ్. తమిళనాడు, కేరళ, తెలంగాణ ,కర్ణాటక, పాండిచ్చేరి) రాష్ట్రాల పరిధిలోని హ్యాండ్ వాల్ పోటీల్లో ఎంపికైన వీరు పాల్గొంటారని ఫిబ్రవరి 19వ తేదీ నుండి బాలుర విభాగం ఫిబ్రవరి 2వ తేదీ నుండి బాలికల భాగంలో పోటీలు జరుగుతాయని ఎంపికైన క్రీడాకారులకు హేలాపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ లావణ్య ఏవో కరుణానిధి క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు










### “ఫీజుపోరు”లో నువ్వు పెట్టిన బకాయిల

# కుప్ప గురించి కూడా చెప్పు జగన్ రెడ్డి

- ◆ వైసీపీకి సిగ్గులకుండా ఫీజు పోరుబాటనా నీ అవినీతికి అంతు ఉందా జగన్
- ◆ టిఎన్‌ఎఫ్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు: మహేష్ యాదవ్





**దెందులూరు జనవరి 31 నవభూమి** వైఎస్ఆర్ సీపీ ఫిబ్రవరి 5వ తారీకు చేపట్టిన ఫీజు పోరు కార్యక్రమం చేసే అర్హత వైఎస్ఆర్సిపికి లేదని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఆరోపణలు చేశారు.ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5న వైఎస్సార్‌సీపీ చేపట్టే ‘ఫీజుపోరు’ కార్యక్రమం పోస్టర్‌ను వైసీపీ దొంగల ముఠా అంతాకలిసి విడుదల చేశారని ఎద్దేవా చేసారు .విద్యార్థులు చదువు, ఉద్యోగాలు రాజశేఖర్ రెడ్డి పెట్టిన భిక్ష అని వాగుతున్న జోగి మాటలకు అర్థం ప్రజలు బిక్షగాళ్లు అనేనా? ప్రజలను బిక్షగాళ్లతో పోలుస్తున్న వైసీపీ నేతలకు అసలు నాయకులుగా కొనసాగే అర్హత లేదు...గతంలో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ ని విద్యా దీవెనగా మార్చి తామేదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు సిగ్గులేకుండా జగన్ రెడ్డి ప్రచారం చేసుకున్నాడు.గతంలో విద్యార్థుల తరపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసింది. కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచార్భాటంతో విద్యా దీవెన అంటూ విద్యార్థుల్ని, వారి తల్లితండ్రుల్ని మోసం చేశాడు.ఆ ఇచ్చేది కూడా పోనీ సకాలంలో ఇచ్చాడా అంటే ఎప్పుడు ఖాతాలో ఎప్పుడు వేసావాడో తెలియదు, కళాశాల యాజమన్యాలు విద్యార్థుల్ని వేధించాయి. కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయనీయ్యమంటూ విద్యార్దుల్ని ఇబ్బందులకు గురి చేశాయి.దిగిపోయే ముందు కూడా బటన్ నొక్కి డ్రామా ఆడాడు, బకాయిల కుప్ప పెట్టి పోయాడు...2014-2019 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ చేస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి అది కూడా విడతల వారీగా ఇచ్చి, దాదాపు 7 లక్షల మంది పేద విద్యార్థులను మోసగించి ఇంకా సిగ్గులేకుండా మాట్లాడతారా?విద్యా దీవెన అని గొప్పలు చెప్పి తల్లిదండ్రులతో అప్పులు చేయించి విద్యార్థులను ముప్పు తిప్పలు పెట్టి వారిని మానసిక క్షోభ పెట్టిన నీచుడు జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిల వలన డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిపుల్ ఐటీ, ఇతర కోర్సులు పూర్తి చేసిన ఉన్నత విద్య చదివే అవకాశం లేక పలువురు, ఉద్యోగావకాశాలు కోల్పోయి మరికొందరు విద్యార్థులు సతమతమయ్యారు.... ఏ మొహం పెట్టుకుని ధర్నా చేస్తున్నారు? మీ దరిద్రపు పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో 2022లో శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన ఓ యువతి... ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ముందే కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది నిజామా కాదా? 2021-22 4వ క్వార్టర్ నగదు విడుదల చేయకపోవడంతో విజయవాడలోని ఓ కాలేజీ రూ.60 వేల ఫీజు కట్టాలని ఓ విద్యార్థికి కాలేజీ యాజమాన్యం తాఖీదు ఇచ్చింది లేదంటే పరీక్షలు రాయనీయబోమని ఇబ్బంది పెట్టింది నిజామా కాదా? డిసెంబర్ 17, 2023న నెల్లూరు జిల్లా కావలిలో ఫీజ్ రీయింబర్స్ మెంట్ డబ్బులు అందలేదని దాదాపు 30 మంది ఫైనల్ ఇయర్ నర్సింగ్ విద్యార్థులను నర్సింగ్ కళాశాల బయటకు పంపేసింది నిజామా కాదా? వైసీపీ దొంగ ముఠా వీటికి సమాధానం చెప్పాలి....ఇవ్వని ఫీజులకు కూడా పెద్ద పెద్ద పేపర్ ప్రకటనలు ఇచ్చుకుని బాకా కొట్టుకుంది మీరు కాదా? ఫీజు రీయింబర్స్‌మెంట్ –?రూ.2,832 కోట్లు వసతి దీవెన బకాయిలు – ?రూ.989 కోట్లు పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ –?రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టి, అందినకాడికి దోచుకుని, బెంగళూరు ప్యాలస్ లో కూర్చొని నీచరాజకీయాలు నడుపుతున్న వైసీపీ దొంగల ముఠా నాయకుడు జగన్ రెడ్డి తాను పెట్టిన బకాయిల గురించి, దోపిడీ గురించి సమాధానం చెప్పాలి....ఎలాంటి అవాంతరాలు లేకుండా కాలేజీలకే నేరుగా ఫీజులు చెల్లించే విధానాన్ని మార్చేసి తల్లుల ఖాతాలకే అని నీ రాజకీయ అవసరం కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టలేదా జగన్ రెడ్డి? ఆ ఫీజులు కూడా విడతల వారీ చెల్లింపులు అన్నాడు, కాలేజీలు అంగీకరించకపోవడం వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను పెద్ద కాలేజీలకు దూరం అయ్యారు... ఈ పాపం నీది కాదా జగన్ రెడ్డి? 5 ఏళ్లకు ఏడాదికి 4 విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే రూ.4,271 కోట్లబకాయిలు పెట్టిన నువ్వు కాదా అసలు 420 జగన్ రెడ్డి? ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసింది. వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నది...విద్యార్థులను ఫీజు కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని కాలేజీలకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది.రైతుపోరు అన్నాడు, అట్టర్ ఫ్లాప్ అయింది, అయినా సిగ్గులేని రాజకీయ నేత జగన్ రెడ్డికి బుద్ధి రాదు... ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని చూస్తే సైకోకి మనశ్శాంతి లేదు.... ప్రజల చేత పేడ నీళ్లు మొహం మీద కొట్టించుకునే దాకా ఆ పార్టీ అధినేతకు బుద్ధి రాదు... నేతలకు రాదు... ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కొమ్మరెడ్డి మణికంఠ, ఏలూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మారం సూర్య, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు %జూంఎ% నాయుడు, పిలరిశెట్టి వింధ్య, లావణ్య, గంగరాజు, తలమల వంశి, కొలుసు జయంత్, కే రవితేజ తదితరులు పాల్గొన్నారు.

### వైయస్సార్ ఫీజు పోరు పోస్టర్లను

# విడుదల చేసిన జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం జనవరి 31 నవభూమి** రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ అమలులో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ పాలనకు నిరసనగా ఈ నెల 05 వ తేదీన నిర్వహించే “ఫీజ్ పోరు” ర్యాలీ నేపథ్యంలో, స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు వై.యస్.ఆర్.సి.పి అనంతపురము జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన “ ఫీజ్ పోరు” పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా ఫీజ్ పోరు పోస్టరు ను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ చెల్లించకుండా వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని, గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ క్రమం తప్పకుండా చెల్లించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేశారని, ప్రస్తుతం విద్యార్థులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల తరపున వై.యస్.ఆర్.సి.పి పోరాటానికి సిద్ధం కావాలని, ఈ పోరాటానికి ప్రతి ఒక్క కార్యకర్త వచ్చి విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురము నగర పాలక సంస్థ డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ కబ్జాలకు పాల్పడితే ఖబడ్దార్

### మాజీ ఎమ్మెల్యే చిర్ల హెచ్చరిక







**రావులపాలెం ,నవభూమి:**భూకబ్జాలకు పాల్పడితే ఖబడ్దార్ అంటూ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. రావులపాడు జంక్షన్ వద్ద గల మేడపాటి శ్రీనివాసరెడ్డి సైటులో మండపేట రౌడీలు గత నాలుగు రోజులగా టెంట్ లు వేసి కబ్జా చేసిన విషయం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తెలుసుకుని శుక్రవారం వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆ సైట్ కు వెళ్లి టెంట్లు, గ్రీన్ మ్యాట్లును పీకి అవతల పారేశారు. మాజీ ఎమ్మెల్యే రంగప్రవేశం చేయడంతో ఆ సైట్ ను కబ్జా చేసిన రౌడీలు పారిపోయారు. ఇంతలో అక్కడికి వచ్చిన పోలీసు అధికారులకు సివిల్ కేసులో పోలీసులు జోక్యం చేసుకోవడం తప్పు అని బుద్ధి చెప్పారు. అక్కడి నుంచి నడుచుకుంటూ రావులపాలెం పోలీస్ స్టేషన్ కు వెళ్లి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు.అనంతరం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి స్థానిక నాయకుల వైఖరిని తప్పుపట్టారు. వారు ఇసుక,మట్టి దోపిడీలు చాలక భూకబ్జాలు కూడా ప్రారంభించారని విమర్శించారు. రావులపాలెంలో ఎన్నడూ ఈ సంస్కృతి లేదని, ఈ సంస్కృతిని ప్రోత్సహించేది ఎవరైనా సరే, వారి మీద కఠిన చర్యలు తీసుకోవాల్సిందే అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిర్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాలకు ప్రతిపాదన రూపొందించాలి

### కలెక్టర్ మహేష్ కుమార్

**కోనసీమ జనవరి.31 నవభూమి** .అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని . సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండేలా నవీకరణ చేపట్టి న సర్వే ప్రతిపాదనలు కాంపోనెంట్ వారీగా విద్యార్థుల దామాస ప్రాతిపదికన రూపొందించాలని కలెక్టర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. ఆయన అమలాపురంలోని జిల్లా



కలెక్టరేట్ వద్ద . జిల్లా అధికారులతో శు క్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు సర్వే నివేదికలో స్పష్టత కొరబడిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంక్షేమ శాఖ డివిజనల్ ఇంజనీర్ సుబ్బరాజు. ఆర్డబ్ల్యూఎస్. పంచాయతీ రాజ్. ఆర్అండ్‌బిఇంజనీర్లు. వివిధ వసతి గృహాల సంక్షేమ అధికారులు. రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్. తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడ బ్రిడ్జి నిర్మాణ పనులు

# పునః ప్రారంభించాలి



### కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం. జనవరి 31.నవభూమి.** జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వారం రోజుల్లో పూర్తిస్థా యిలో పున: ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత గుత్తేదారులు రహదారులు భవనాలశాఖ జాతీయ రహదారుల ఇంజనీర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరే ట్ నందుశుక్రవారం గుత్తేదారులు ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఫ్లై ఓవర్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కారణాల మూలంగా నిలిచిపోయిన నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఇప్పటికే బ్రిడ్జి నిర్మాణ పనులులో జాప్యాలు ఎదురయ్యాయని వీటిని అధిగమించి నిర్మాణ పనులలో మరింత పురోగతిని చూపాల్సిన అవసరం ఉందని వారం రోజులలో పనులను పున: ప్రారంభించాలని .ఫ్లై ఓవర్ నిర్మాణానికి అవసరమైన మట్టిని సమకూర్చడం జరుగు తుందని అయితే శాస్త్రీయంగా పరిశోధన చేసి ఏ ప్రాంతంలో మట్టి నిర్మా ణానికి అనువుగా ఉంటుందో నిర్ధారించుకోవాలన్నారు. స్ట్రక్చర్ల నిర్మాణం తదితర పనులను పురోగతిని సాధించాలన్నారు. ఫిబ్రవరి 14, 15, తేదీ లలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రావులపాలెం గ్రామంలో నిత్యం ఉండే ట్రాఫిక్ రద్దీని క్రమ బద్ధీకరించేందుకు వీలుగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు సమగ్ర ప్రతిపాదనలు భూసేకరణ, ఫ్లైఓవర్ నిర్మాణం అంశాలపై సిద్ధం చేయా లని జాతీయ రహదారులు ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు డి సురేంద్రనాథ్ సృష్టి .కాంట్రాక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్ రామకృష్ణ. టీం లీడర్ కన్సల్టెన్సీ ఏ శ్రీనివాసరావు. తదితరులు పాల్గొ న్నారు.

## ఎంపి లాండ్స్ సమీక్షలో పార్లమెంట్ సభ్యులు

# అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం జనవరి 31 నవభూమి** జిల్లా ప్రణాళిక కార్యాలయంలో జిల్లా ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి వివిధ రకాల ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా గ్రామీణ , పట్టణ నీటి సరఫరా శాఖ, జిల్లా మున్సిపల్ కమిషనర్ మరియు ఇంజనీర్స్, ఎంపీఎంసీడీసీ శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఇంజనీర్స్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీ నిధులను , ఎంజిఎన్ఆర్ఇ నిధులను ప్రజలకు ఉపయోగపడు పనులకు గుర్తించాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని, పనులను క్వాలిటీగా చేయాలని, ప్రజలకు ఏమైనా అవసరమైనటువంటి పనులను గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారులకు తెలియజేసి, వాటికి నిధులు వచ్చేటట్లు చేసి సకాలంలో పనులు పూర్తీ చేయడానికి ఇంజనీర్లు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ పనులు పూర్తయిన వెంటనే పేమెంట్ కి బిల్లులు పెట్టాలని, ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, క్లోజ్ చేయాలని తెలియజేశారు. పనికిరానివి ఏమైనా పనులు ఉన్నట్లయితే వాటిని తొలగించి కొత్త వాటిని త్వరగా పంపాలని తెలియజేశారు. పనులను సరైన సమయంలో పూర్తి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని




అనంతపురం ఎంపీ తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని పనులు చక్కగా చేయించాలని ఇంజనీర్లతో తెలియజేశారు. జిల్లా ఉన్నత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేలకు స్థానిక పార్లమెంట్ సభ్యులకు, సంబంధిత శాఖామాత్యులకు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకి ఆహ్వానించి వారికి తగిన ప్రోటోకాల్ పాటించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ గారు తెలియజేశారు.

# మోదకొండమ్మ అమ్మవారికి అరకేజీ వెండినీ విరాళంగా అందజేసిన భక్తులు

**మాడుగుల జనవరి 31 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు అర కేజీ వెండి నీ విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన గెంజి జగ్గారావు కన్నతల్లి దంపతుల కుమారులు గెంజి రాజేష్ కుమార్ (ఉప సర్పంచ్) దంపతులు, గెంజి సుబ్రద్రరావు దంపతులు గెంజి నరసింహ మూర్తి నాయుడు దంపతులు కలిసి అమ్మవారికి అర కేజీ వెండి నీ విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , రాయపురెడ్డి కొండలరావు , కొన అప్పల నాయుడు , పడాల సత్య నారాయణ , కలిమి శివ , కలిమి గోపాల్ , పోతిన జగదీష్ , జొన్నపల్లి నాగరాజు , జాజీ మొగ్గల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటి సేవలు అమోఘం

- పేదలకు వైద్యాన్ని అందజేస్తున్న ఆర్డిటి ఆస్పత్రులు
- 25% పేషెంట్‌భరిస్తే 75% ఆర్డిటిసంస్థ సహకారం
- చిల్డ్రన్స్, మహిళా గర్భిణీలకు మెరుగైన వైద్యం
- విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్న ఆర్డిటి



**అనంతపురం జనవరి 31 నవభూమి** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ఆర్డిటి సంస్థ లక్ష్యం. విద్య తర్వాత అత్యధికంగా వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఎంతోమంది పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ వారి ప్రాణాలను రక్షిస్తూ ముందుకు సాగుతోంది ఆర్ డి టి సంస్థ. కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ పేద రోగులు వెళ్లాలంటే లక్షల రూపాయలు అవసరం. ఆ స్థాయిలో తక్కువ ఖర్చుతో మంచి మెరుగైన వైద్యాన్ని అందజేస్తూ పేద రోగులకు అండగా నిలుస్తోంది ఆర్డిటి సంస్థ.కార్పొరేట్ హాస్పిటల్స్ క కంటే మెరుగైన వైద్యం ఆర్డిటి సంస్థ అందజేస్తున్నట్లు తెలుస్తోంది. అనంతపురం ఉమ్మడి జిల్లాలో బత్తలపల్లి, కళ్యాణదుర్గం, బత్తలపల్లి కేంద్రాల్లో ఆర్డిటి సంస్థ గత 20 ఏళ్ల కిందటే ఆసుపత్రులను ఏర్పాటుచేసి పేద రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందజేస్తూ వారికి బాసటగా నిలుస్తోంది. బడుగు బలహీన వర్గాలకు 25% ఫీజు చెల్లిస్తే 75% ఆర్డిటి సమస్త భరిస్తోంది. మిగతా అన్ని వర్గాలకు కూడా 40% ఫీజు చెల్లిస్తే 60 శాతం ఆర్డిటి సంస్థ భరిస్తోంది. జనరల్ హాస్పిటల్, చిన్నపిల్లలకు చికిత్సలు చేయడంతో పాటు, ఆర్తో, డెంటల్, గుండె, తదితర జబ్బులకు ట్రీట్మెంట్ అందిస్తోంది. డాక్టర్లు, నర్సులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తోంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మందులు అందించడంతోపాటు ప్రతినెల బత్తలపల్లి, కళ్యాణ దుర్గం , కనేకల్లు ఆసుపత్రులలో దాదాపు 1500 మంది గర్భిణీ స్త్రీలకు కాన్పులు చేయడంతో పాటు చిల్డ్రన్స్ కు కూడా వైద్యాన్ని అందిస్తోంది. తల్లికి బిడ్డకు ఎటువంటి ప్రాణ హాని కలగకుండా ఆర్డిటి ఆసుపత్రులు సంరక్షిస్తున్నాయి. ఆర్డిటి సంస్థ ఇంకా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడానికి బెంగళూరు నగరంలోని సెయింట్ జాన్, నారాయణ తదితర ఆస్పత్రులతో ట్య యప్ అయి ఆడిటి సంస్థ ఇచ్చిన లెటర్ ఆధారంగా రోగులకు అక్కడ మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ వారి ప్రాణాలను కాపాడుతోంది. కరోనా సమయంలో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిని కోవిడ్ హాస్పిటల్ గా మార్చి కోవిడ్ ఫస్ట్ వేవ్ సెకండ్ వేవ్ లో కోవిడ్ పేషెంట్లకు ఆక్సిజన్ అందుబాటులోకి తీసుకొచ్చి ఆర్డిటి ఆసుపత్రిలో ఎవరికి ప్రాణహాని కలగకుండా స్పెయిన్ కు చెందిన డాక్టర్లతో ప్రత్యేక వైద్యాన్ని కోవిడ్ పేషెంట్లకు అందజేశారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్ ను కలవడంతో వారు బత్తలపల్లి ఆసుపత్రిని కోవిడ్ ఆసుపత్రిగా ఆ సమయంలో మార్చడం జరిగింది. రాయలసీమలోని కర్నూలు, కడప, చిత్తూరు ప్రాంతాల నుంచి పేషెంట్స్ బత్తలపల్లి ఆసుపత్రికి వచ్చి ట్రీట్మెంట్ తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో ప్రజాప్రతినిధులు బత్తలపల్లి లో కోవిడ్ సమయంలో మంచి వైద్యాన్ని అందజేస్తున్నారని కొంతమంది రికమండేషన్ లెటర్లు తీసుకువచ్చిన వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఆర్డిటి డైరెక్టర్లు మంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్లు ఎటువంటి తారతమ్యం లేకుండా హాస్పిటల్ కెపాసిటీ ప్రకారం కోవిడ్ పేషంట్లను చేర్చుకోవడం జరిగినట్లు తెలుస్తోంది. అలాగే కరోనా సమయంలో కొంతమంది పరిస్థితి విషమంగా మారి కరోనాతో మృతి చెందిన సమయంలో వారి మృతదేహాలను వారి ఇళ్ళకు తీసుకుని వెళ్లాలంటే ఒక డెడ్ బాడీకి 30 వేల రూపాయలు కావాలని అంబులెన్స్ వారు డిమాండ్ చేయడంతో వారి కుటుంబ సభ్యులు మాకు స్తోమతలేదని చెప్పడంతో ఆర్డిటి సమస్త కొన్ని అంబులెన్స్లనుఏర్పాటుచేసి మృతదేహాలను తరలించారు. కరోనా సమయంలో వందల ఆక్సిజన్ సిలిండర్లు కొనుగోలు చేసి కరోనా పేషెంట్లకు కొరత లేకుండా ఆక్సిజన్ అందజేసింది. అనంతపురం జిల్లాలోని కాకుండా శ్రీశైలం తెలంగాణ ప్రాంతంలో కొన్ని ప్రాంతాల్లో ఆస్పత్రులను ఏర్పాటుచేసి రోగులకు మెరుగైన వైద్యాన్ని ఆర్డిటి సంస్థ అందజేస్తుంది. ప్రతిరోజు బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణదుర్గం ఆర్డిటి ఆసుపత్రుల్లో చికిత్స పొందడానికి వేలాది సంఖ్య లో రోగులు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్లు, విశాల ఫెర్రర్లు దగ్గరుండి ఆసుపత్రులను పర్యవేక్షిస్తూ రోగుల యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. బత్తలపల్లి కనేకల్లు, కళ్యాణ దుర్గం ఆరోగ్య కేంద్రాల్లో అన్ని ఎక్విప్మెంట్స్ తో రోగులకు చికిత్సలు అందిస్తూ ఆర్ డి టి సంస్థ ముందుకు వెళుతుందని చెప్పవచ్చు. కరువు ప్రాంతంలో పేద ప్రజలకు ఆర్డిటి సంస్థ అండగా ఉంటూ అన్ని వర్గాలకు బాసటగా నిలుస్తోంది. విద్య, వైద్యం తోపాటు, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, పేదవారికి ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ చెక్ డ్యాం లునిర్మిస్తూ అనంతపూర్ జిల్లా అనే కాకుండా ఇతర జిల్లాలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు ఆర్ డి టి సంస్థ చేస్తూ అందరి చేత మన్ననలు పొందుతున్నట్లుతెలుస్తోంది. ఆర్డిటి సంస్థ చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఎన్నో అవార్డు లు ఇవ్వడం జరిగింది. స్పెయిన్ దేశం ద్వారా ఎన్నో అవార్డులు ఆర్డిటి సంస్థ పొందింది. ఇలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ఆర్డిటి సంస్థ పేరు ప్రఖ్యాతలు పొందటం లో మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిసింది. ప్రజలందరి చేత శభాష్ అనిపించుకుంటున్న ఏకైక సంస్థ ఆర్డిటి సంస్థని పలువురు చెబుతున్నారు.














## వాస్తవాలను ప్రచురించే పత్రికలకే మనుగడ

### అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన నవభూమి దిన పత్రిక

### ఎంపీడీఓ సుబ్బరాజు,ఎంపీడీఓ చేతులమీదుగా నవభూమి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌతాళం, జనవరి31 నవభూమి** :వాస్తవాలను ప్రచురించే పత్రికలకే మనుగడ ఉంటుందని ఎంపీడీఓ సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కౌతాళంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్బరాజు చేతుల మీదుగా నవభూమి న్యూస్ -2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన నవభూమి పత్రిక ప్రజాదరణ పొందిందన్నారు. ప్రజల మన్ననలు పొందుతోందని చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా దినపత్రికలు ఉంటాయని, ప్రతి దిన పత్రిక ప్రజాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏవో అధికారి సత్తన్న పాల్గొన్నారు.

## వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



**కౌతాళం, జనవరి31 నవభూమి** : కౌతాళంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మ అర్పణ రోజు సందర్భంగా శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి కుంకుమార్చన , పుష్పార్చన మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అమ్మవారి ఆత్మ అర్పణ రోజు సందర్భంగా ప్రకటించింది. అమ్మవారి పర్వదినాన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ కు , రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు కౌతాళం ఆర్యవైశ్య మండల అధ్యక్షులు రాఘవేంద్ర శెట్టి తెలిపారు.



## మార్చిలోగా పెండింగ్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లు అందజేస్తాం

### జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉమాపతి



**కోసిగి జనవరి 31 నవభూమి** జిల్లాలోని వ్యవసాయానికి రైతులు దరఖాస్తు చేసుకొనినేటికి పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను మార్చి ఆఖరిలోగా పూర్తిస్థాయిలో అందజేస్తామని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉమాపతి పేర్కొన్నారు శుక్రవారం నాడు ఆయన జిల్లాలోని ఎమ్మిగనూరు, మనవాసి, పెద్దకడబూరు, వందగల్లు, కోసిగి, కౌతాళం, విద్యుత్ సబ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఆయా సబ్ స్టేషన్లలో వోల్టేజ్ సమస్యలను వివిధ రకాల సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో ప్రతినెల రెండవ శనివారం మెయింటెనెన్స్ డే పకడ్బందీగా చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 7500 వరకు ట్రాన్స్ఫార్మర్ల కొరకు దరఖాస్తు చేసుకొని పెండింగ్ లో ఉన్నాయన్నారు అందులో కోసిగిలో 220 వరకు పెండింగ్ ఉన్నాయన్నారు సీనియారిటీ ప్రకారం గత ఏడాది ఆగస్టు వరకు అందజేసినట్లు తెలిపారు .మార్చి లోగా పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేస్తామని వెల్లడించారు అలాగే రైతుల అభిప్రాయం మేరకు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా అందజేస్తున్నామని తెలిపారు జిల్లాలో ప్రతినెల 100% బిల్లులు వసూలువుతున్నాయని ఆయన అన్నారు వలస వెళ్లిన ప్రాంతాలలో బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని విద్యుత్ సిబ్బంది ఫోన్ చేసి వసూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తిన ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులకు గురైన స్తంభాలు దెబ్బతిన్న వెంటనే రిపేరు చేసేలా సిబ్బందికి సూచనలు చేశారు లో ఓల్టేజి సమస్య ఉన్నచోట కొత్తగా అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు ఇందులోకోసిగి ఏ ఈ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు

## ముత్యాల గంగరాజు స్వామి పాదయాత్రకు అనుమతినిచ్చిన డిఎస్పీ

### ఫిబ్రవరి 1వ తేదీన ఆంజనేయ స్వామి వేషధారణలో అనంతపురంలో పాదయాత్ర చేపట్టనున్న ముత్యాల గంగరాజు స్వామి



**కౌతాళం, జనవరి31నవభూమి :** ఫిబ్రవరి 1వ తేదీ(శనివారం)న ఉదయం 8 గంటలకు అనంతపురం పట్టణంలోని తపోవనం నగర్ నుండి ఆంజనేయస్వామి వేషధారణలో రాతి గుండు మోసుకుని పయనం సాగించనున్నట్లు ముత్యాల గంగరాజు స్వామి తెలిపారు. అనంతపురంలో పోలీస్ శాఖ అనుమతి తీసుకున్నామని చెప్పారు. ఇందుకు అక్కడి డియస్పీ అనుమతి నిచ్చారని చెప్పారు. తపోవనం నగర్ నుండి ఆర్టీసీ బస్టాండ్-క్లాక్ టవర్-సప్తగిరి సర్కిల్ మీదుగా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. అనంతపురంలో జరిగే పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. స్వామివారి భక్తిగీతాలు, డిజే సౌండ్ నడుమ పాదయాత్ర సాగుతుందన్నారు. ?భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 4 లేదా 5 గంటలకు పాదయాత్ర ముగుస్తుందన్నారు.

### విద్యార్థులందరూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..

# ఉన్నత స్థాయికి ఎదగాలి

- విద్యార్థులందరూ సరైన మార్గాన్ని ఎంచుకోవాలి.. చదువుపై శ్రద్ధ పెట్టాలి
- విద్యార్థులు అందరూ చదువుకోవాలి.. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి
- కేఏసి ప్రభుత్వ జూనియర్ కళాశాల సివిక్స్ లెక్చరర్ పి సుబ్బయ్య
- పి సుబ్బయ్య,ఉమా మహేశ్వర్ లకు వీడ్కోలు పలికిన అధ్యాపకులు,విద్యార్థులు









**నెల్లూరు,జనవరి 31,(నవభూమి)::** విద్యార్థులందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ.. చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల సివిక్స్ లెక్చరర్ పి సుబ్బయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ వివిధ కళాశాలలో విధులు నిర్వహించి.. జనవరి 31వ తేదీన సివిల్స్ లెక్చరర్ పి సుబ్బయ్య,ఒకేషనల్ ల్యాబ్ అటెండర్ ఉమామహేశ్వర్ లు ఉద్యోగ విరమణ పొందారు. ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో ఉన్న కేఏసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి,డివీ ఈవో మధుబాబు, మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మిలు పాల్గొని.. ఉద్యోగ విరమణ చేసిన సివిల్స్ లెక్చరర్ పి సుబ్బయ్య,ఒకేషనల్ ల్యాబ్ అటెండర్ ఉమామహేశ్వర్ లకు అధ్యాపకులు పూల మాలలు వేసి.. పుష్పగుచ్ఛాలు అందజేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి.. వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విధంగా సివిల్స్ లెక్చలర్ పి సుబ్బయ్య కృషి చేశారని కొనియాడారు.అలాగే ఒకేషనల్ ల్యాబ్ అటెండర్ ఉమామహేశ్వర్ తనకు కుడి భుజంగా ఉంటూ.. విధి నిర్వహణలో ఒకేషనల్ ల్యాబ్ అటెండర్ ఉమామహేశ్వర్ మంచి పేరును సంపాదించుకున్నారని కొనియాడారు.ప్రతి ఒక్క విద్యార్థి అధ్యాపకులను ఆదర్శంగా తీసుకొని.. చదువుపై శ్రద్ధ పెట్టి.. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ చేసిన పి సుబ్బయ్య మాట్లాడుతూ తన ఉద్యోగ విరమణ ఆత్మీయ సభలో పాల్గొని.. తనకు ఆత్మీయ వీడ్కోలు పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు,కళాశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు స్వాగతం పలికిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం జనవరి 31 నవభూమి** లండన్ పర్యటన ముగించుకొని బెంగళూరులో అడుగుపెట్టిన వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ,వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుల బోకే అందజేసి సాదర స్వాగతం పలికారు. వైయస్ జగన్ తో పాటుగా తన నివాసానికి వెళ్లారు%ా



## వైయస్ జగన్‌ను కలిసిన వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం జనవరి 31 నవభూమి** లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివ వై యస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం వైఎస్ఆర్ సిపి నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగళూరు ఎయిర్పోర్ట్ లో దిగిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు అనంతపురం జిల్లా వైసిపి నేత ఆలూరు సాంబ శివా రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీవాసవి మాత ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం






**నెల్లూరు,జనవరి 31,నవభూమి::** శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి దగ్గర జ్యోతినగర్ ప్రాంతంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతా ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు చిడేళ్ల జనార్దన్ మాట్లాడుతూ శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి దగ్గర జ్యోతి నగర్ ప్రాంతంలో సుమారు 1000మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య సేవా సంఘాన్ని 2016వ సంవత్సరంలో ప్రారంభించామన్నారు. అప్పటినుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.మరి ముఖ్యంగా కరోనా సమయంలో ఆహార పొట్లాలను పంపిణీ చేశామన్నారు.రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మనోజ్,సుధాకర్, సురేష్, సుబ్బారావు,మస్తాన్ రావు,శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఆర్టీసీ బస్సును ఢీకొన్న యువకులు

**కోసిగి జనవరి 31 నవభూమి** మండల కేంద్రమైన కోసిగి గ్రామం ఉరుకుంద ఆర్చి సమీపంలో కోసిగి వైపు నుండి ఉరుకుందకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఉరుకుంద వైపు నుండి కోసిగి వైపుకు మద్యం మత్తులో బైక్ మీద వస్తున్న యువకులు బస్సులు ఢీకొని తీవ్రగాయాల పాలయ్యారు ఉరుకుంద వైపు నుండి ఫుల్లుగా మద్యం తాగి ఒక మద్యం బాటిలు బైక్ లో ఉంచుకొని ఎదురుగా వస్తున్న ఉరుకుంద బస్సును ఢీకొన్నారు .అయితే డ్రైవర్ అప్రమత్తంగా ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. కోసిగి మండలం దిద్ది గ్రామానికి చెందిన భీమయ్య తిమ్మప్పగా వారిని గుర్తించారు వెంటనే గాయాల పైన భీమయ్యను మద్యం మత్తులో ఉన్న తిమ్మయ్య ను చికిత్స నిమిత్తం కోసిగి ఆసుపత్రి తరలించారు.పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు.



### అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

# తప్పకుండా అందిస్తాం

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 41648 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్ల 23లక్షల 57వేల 500 పంపిణీ
- ఉదయం 6 గంటలకే పింఛన్లు పంపిణీ కి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తప్పనిసరిగా హాజరుకండి
- పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంతపురం జనవరి 31 నవభూమి** అర్హులైన పేదలందరికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు దశలవారీగా అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ లో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని పంచాయతీల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఉదయం 6 గంటలకే స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కారణాలతో హైదరాబాదులో ఉన్నందువల్ల ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నారని అందుకు ప్రజలు మన్నించాలని మాజీ మంత్రి కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒకే రోజులో సుమారు 41648 మంది అర్హులైన లబ్ధిదారులకు 18,23, 57 ,500 కోట్ల రూపాయలు పింఛన్ డబ్బులను ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ జరుగుతోందని అన్నారు. ఇంత భారీ ఎత్తున నియోజకవర్గంలో ఒకే రోజులో 98 శాతం డబ్బులు మంచి ఒక పండుగ వాతావరణం లో ప్రజలకు ప్రభుత్వ సొమ్ము పంపిణీ కావడం ఒక చరిత్ర అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయా మండలాల్లోని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సచివాలయ ఉద్యోగులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఆయా పంచాయతీల్లో తప్పనిసరిగా హాజరుకావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.



## ప్లానింగ్ కార్యదర్శులు ఆక్రమణలను గుర్తించండి

### సచివాలయం అధికారులను ఆదేశించిన కమిషనర్ నందన్

**నెల్లూరు,జనవరి 31,(నవభూమి)::** వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలోని ఆక్రమణలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు.నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్లానింగ్ కార్యదర్శులు విధులను ప్రణాళికాబద్ధంగా నిర్వర్తించాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆక్రమణలకు గురైన నగరపాలక సంస్థకు చెందిన స్థలాలను గుర్తించి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు.లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం పై లేఔట్ యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు.తమ పరిధిలోని షాపులకు సంబంధించి అడ్వర్టైజ్మెంట్ టాక్స్ వసూలు చేయాలని,అలాగే వార్డ్ కు పరిధికి సంబంధించి ప్లాన్లు వెంటనే తయారు చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిపి పద్మజ, ఏ.సీ.పి.వేణు,ప్రకాష్,సర్వేయర్లు,సూపరెంటెండ్ పద్మ, టీ.పీ.బి.వో.లు,వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.





## వాసవి క్లబ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లుగా శ్రీనాధు శ్రీనివాస రావు , పుట్టా నానాజీ



**మాడుగుల జనవరి 31 నవభూమి** : మాడుగుల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాసరావు , పాడేరు కు చెందిన పుట్టా నానాజీ అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లు పదవి ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం చీడికాడ వాసవి క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కె. పూర్ణిమ సమక్షం లో అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీను వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం లో క్యాబినెట్ సెక్రటరీ కె.వీ.సత్యనారాయణ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జీవితమే ఒక సందేశం

**ఎచ్చెర్ల–నవభూమి:** జాతిపిత మహాత్మా గాంధీ జీవితమే ఓ సందేశమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా వర్సిటీలో గురువారం మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ.. సత్యం, ధర్మం, అహింస ఆయుధాలుగా మహాత్ముడు స్వరాజ్య పోరా టం చేశారన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత, ఎస్వో కె.సామ్రా జ్యలక్ష్మి, ప్రిన్సిపాల్స్ ఎస్.ఉదయభాస్కర్, ఎం.అనూరాధ, సీహెచ్ రాజశేఖరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 5న వైసీపీ పోరుబాట

### విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### వైసీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున



**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను సమూలంగా నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకుందని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున పేర్కొన్నారు.విద్యార్థుల చదువుల కోసం అందించాల్సిన ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవటంతో యజమాన్యాల నుంచి తీవ్ర వత్తిళ్ళను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్నారని మేరుగ అన్నారు.విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5వతేదిన వైఎస్సార్సీపీ ఫీజు పోరుబాట చేపట్టి ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలని కోరుతామన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫీజు పోరు పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు.నాడు–నేడు పథకంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు.విద్యాభివృద్ధితోనే పేద,మధ్యతరగతి ప్రజలు ఉన్నతస్థితికి చేరుకోగలరనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాతాలకు అనుగుణంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.విద్యార్థులు అన్ని వసతులు కల్పించటంతో పాటు ఫీజురీయింబర్స్మెంట్ చక్కని చదువులు కొనసాగటం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాకా నాలుగు త్రైమాసికాలుగా బకాయిలు పెట్టిన ఫీజురీయింబర్స్మెంట్, వసతిదీవెన ద్వారా రూ.3900కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.5న విద్యార్థుల పక్షాన ఫీజు పోరు :విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్పై నిరసన గళం విప్పేందుకు ఈనెల 5న వైఎస్సార్సీపీ ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టిందని మేరుగ నాగార్జున పేర్కొన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ నిరసనతో ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు.ఫీజుపోరు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మరుప్రోలు కొండలరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వై.సోహిత్,పార్టీ నాయకులు వడ్డిముక్కల డేవిడ్,చల్లా రామయ్య,కొక్కిలిగడ్డ చెంచయ్య,మోర్ల సముద్రాలగౌడ్,గంగిశెట్టి రత్తయ్య,గొర్రుముచ్చు వెంకటేశ్వర్లు,జోగి రాజా,తన్నీరు అంకమ్మరావు,బడుగు ప్రకాష్ తదితురులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఎమ్మెల్యే వేగేశన ప్రతేక పూజలు

**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆత్మార్పణ దినోత్సవంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,బూర్లె రామసుబ్బారావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.–కర్లపాలెంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## ఘనంగా ప్రజా యుద్ధనౌక

# గద్దర్ 76వ జయంతి

**బాపట్ల – నవభూమి :** ప్రజా యుద్ధనౌక గద్దర్ 76వ జయంతి దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజా యుద్ధనౌక వాగ్గేయకారుడు గద్దర్ 76వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని పాత ఎండిఓ ఆఫీసు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే మహనీయుల విగ్రహాలు గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు.సీనియర్ దళిత నాయకులు అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక మాట్లాడుతూ 5000 పాటలుపైన పాడి ఒక మూడు వేల విప్లవ పాటలు రచించి భారతదేశంలోని అత్యున్నత స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. కారంచేడు,చుండూరు, నీరుకొండ, పిప్పర, టంగుటూరు,బదిరి కుప్పం ఇలా ఎన్నో గ్రామాలలో దళితులపై జరిగిన దాడులకు నిరసిస్తూ జననాట్యమండలిలో సాంస్కృతిక విప్ల ఉద్యమకారుడుగా ఆయన పాటలు పాడి ప్రజల్లో చైతన్యాన్ని నింపాడన్నారు.అలాంటి మహనీయుని మనం గుర్తు చేసుకోవడం అదృష్టంగా భావిస్తూ 1989లో బాపట్ల ఎస్జీ హోమ్లో ఆయన గజ్జి గట్టి పాట పాడి ఇక్కడి నుండి కారంచేడు బాధితుల దగ్గరకు వెళ్లాడని చార్వాక గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గ



ఇన్చార్జి గుదే రాజారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజునబాబు,కులవక్షత పోరాట సమితి నాయకులు శరత్,ఏయన్పిఎస్ నాయకులు కుమ్మరి శామ్యూల్,అంబేద్కర్ ఇస్ట్ కంచర్ల వెంకటగిరి, దాసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి కనబరుస్తూ మెరుగైన ప్రదర్శన చేయాలి

**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జెండా ఎగురవేసి ప్రారంభించారు.బాపట్ల,చీరాల,రేపల్లె సబ్ డివిజన్స్,ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అధికారులు సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించి అడిషనల్ ఎస్పీకి గౌరవవందనం సమర్పించారు.అనంతరం క్రీడాకారులతో స్పోర్ట్స్ మీట్ ప్రతిజ్ఞ చేయించి శాంతికి చిహ్నమైన తెలుపు కపోతములు ఎగురవేశారు.క్రీడా పోటీలు ప్రారంభానికి సూచికగా బెలూన్లను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ జెండా ఊపి పురుషుల 100 మీటరల్ల పరుగు పందేన్ని ప్రారంభించారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు 3 రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.బాపట్ల,చీరాల,రేపల్లె సబ్ డివిజన్ల పరిధిలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు,సిబ్బందిలలో పోటీలలో పాల్గొన్నారన్నారు.వారిని 5 బృందాలుగా విభజించి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం పోలీస్ శాఖలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీస్ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయని ఆ ఒత్తిడిని అధికమించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు.క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని,ఫలితమేద్కెనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడాపోటీలలో పాల్గొనాలని సూచించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే స్పోర్ట్స్ మీట్కు పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల,బాపట్ల,సీసీఎస్ డిఎస్పీలు మోయిన్,రామాంజనేయులు,శ్రీనివాసరావు,జగదీష్ నాయక్,ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



## ఏజెన్సీలో భగ్గుమన్న భూవివాదం

**బుట్టాయగూడెం, (నవభూమి):** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరుల మధ్య మరోసారి భూవివాదం భగ్గుమంది. గిరిజన పేదలు గుడిసెలు వేసుకున్న భూమి ప్రభుత్వ పోరంబోకు అని గిరిజనులు వాదిస్తున్నారు. తమ వద్ద భూమికి సంబంధించిన పక్కా ఆధా రాలు ఉన్నాయంటూ గిరిజనేతరులు చెబుతు న్నారు. మండల కేంద్రంలోని 550/4, 550/5, 550/6 సర్వే నెంబరులో సుమారు 3 ఎకరాల భూమి పుంత పోరంబోకు భూమి అంటూ 70 మంది ఆదివాసీ గిరిజనులు సుమారు 20 రోజుల క్రితం గుడిసెలు వేశారు. గిరిజను లు ఆక్రమించిన భూమి త మదేనంటూ గిరిజనేతరుడు కరాటం సునీల్ మరికొందరు గిరిజనేతరులు చెబుతున్నా రు. గురువారం పేదల గుడి సెలను గిరిజనేతరులు తొల గించే ప్రయత్నం చేస్తున్నార ని తెలుసుకున్న సీపీఎం మం డల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, కుంజా సత్య నారాయణ, పోలోజు నాగేశ్వరరావు, మొడియం నాగమణి ఆధ్వర్యంలో గిరిజనులు బుట్టాయగూ డెం%–%కన్నాపురం రహదారిపై బైఠాయించారు. గిరిజనుల గుడిసెలను తొలగించిన కరాటం సు నీల్పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ఎస్సై డి.దుర్గా మహేశ్వరావు ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించ వద్దని ఆందోళనకారులకు తెలిపారు. వారు వినకపోవడంతో తెల్లం రామకృష్ణ, కుంజా సత్యనారాయణను స్టేషన్కు తరలించారు. సంఘటనా స్థలం నుంచి ఇరువర్గాల వారిని ఎస్సై దుర్గా మహేశ్వరావు పంపించి వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీ లించుకోవాలని సూచించారు.



# ఉద్యోగుల సర్వీస్ సంక్షేమానికి రెవెన్యూ ఓపెన్ హౌస్ .జెసి. నిశాంత్



**అమలాపురం. జనవరి31 నవభూమి** .ఉద్యోగుల సర్వీస్కు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారానికి ఉద్యోగుల సంక్షేమానికి కాంక్షించి కోనసీమ రెవిన్యూ ( ఓపెన్ హౌస్ )పేరిట వినూత్న వరవడికి శ్రీకారం చుట్టి. జనవరి నుంచి ప్రారంభించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ప్రతి నెల మూడు విభాగాల ఉద్యోగుల సర్వీసుకు సంబంధించిన అంశాలపై అర్జీలు స్థానిక కలెక్టరేట్లో ప్రతినెల 3 విభాగాల ఉద్యోగులు సర్వీసు కు సంబంధించిన . అంశాలపై అర్జీలు కలెక్టరేట్లో ప్రతి నెల మొదటి శనివారం స్వీకరించడం జరుగుతుందని దీనిలో భాగంగా రెండో దఫా అర్జీలు స్వీకరణ కార్యక్రమం మొదటి శనివారం అయిన ఫిబ్రవరి ఒకటో తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు స్వీకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెవెన్యూ పౌరసరఫరాల సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ విభాగాలకు చెందిన ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారానికి ఉద్యోగుల సంక్షేమానికి కోనసీమ రెవెన్యూ కేర్ పేరిట ఈ నూత వర వడిని శ్రీకారం చుట్టడం ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ జిల్లాలోని అమలు చేయడం జరగలేదని మొట్టమొదటిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని జిల్లాలో ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఓపెన్ హౌస్ ప్రక్రియ కావున రెవెన్యూ పౌరసరఫరాల సర్వే అండ్ ల్యాండ్ రికార్డు విభాగాల్లో ఉద్యోగులు కోనసీమ రెవిన్యూ పేరు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ఆయా విభాగాలలో మంచి సమగ్ర అభివృద్ధిని సాధించి జిల్లాను అభివృద్ధి సంక్షేమ పరంగా ప్రగతి పదములో నడిపించాలని కలెక్టర్ నిశాంతి ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు



**బాపట్ల - నవభూమి** :సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉందని బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు అన్నారు.కృష్ణ,గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ సందర్భంగా ప్రజలు గాని ఎవరైనా సభలు సమావేశాలు ర్యాలీలు నిషేధించడమైనదన్నారు.ఎవరికైనా అత్యవసరం అయితే సంబంధిత పోలీసు అధికారి దగ్గరికి మూడు రోజులు ముందుగానే వారి అప్లికేషన్ సమర్పించవలసిందిగా తెలిపారు.

# చెరువు మీదుగా హైవే పనులు

**సబ్బవరం, (నవభూమి):** విశాఖ-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా మండలంలోని చిన్నయ్యపాలెం వద్ద జరుగుతున్న ఇంటర్ చేంజ్ (సింగిల్ ట్రంపెట్) పనులను సబ్బవరం శివారు గ్రామాల రైతులు గురువారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కొటాన అప్పారావు, గొర్లి అచ్చింనాయుడు, తదితరులు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా సాగునీటి చెరువులో నుంచి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. సర్వే నంబరు 109లో 15.9 ఎకరాల్లో పెదనాయుడు చెరువు ఉందని, దీనిని ఆనుకొని అనకాపల్లి- ఆనందపురం హైవేకు, షీలానగర్-సబ్బవరం సాగరమాల రోడ్డును అనుసంధానం చేస్తూ ఇంటర్ చేంజ్ నిర్మిస్తున్నారని చెప్పారు. చెరువుకు చెందిన సుమారు 2.3 ఎకరాలు ఇంటర్ చేంజ్ నిర్మాణానికి అవసరం అవుతుందని, ఇందుకు ప్రతిగా జిరాయితీ భూమిని కొనుగోలు చేసి చెరువు తవ్వి ఇస్తామని గతంలో ఒకసారి జరిగిన సమావేశంలో అధికారులు చెప్పారని గుర్తు చేశారు. దీనిపై నాటి ఇరిగేషన్ ఏఈ ద్వారా ఎస్ఈకి సమాచారం ఇచ్చామన్నారు. అయితే చెరువు స్థలం ఇవ్వడం నిబంధనలు అంగీకరించవంటూ ఎస్ఈ స్పష్టం చేశారని, తరువాత ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఎవరూ ఇటీవల వరకు ఆ ప్రస్తావన తేలేదన్నారు. అయితే వారం రోజుల నుంచి పెదనాయుడు చెరువును పూడ్చి, పక్కనే ట్రెంచ్ తవ్వుతున్నారన్నారు.

## మహిళల సంక్షేమానికి పెద్దపీట

# వేస్తున్న “నరేంద్ర మోదీ”

- గర్భిణీలకు నేరుగా బ్యాంక్ ఖాతాలో రూ.5000
- అర్హులైన గర్భిణీ మహిళలందరూ ఈ పథకాన్ని సద్వినియోగంచేసుకోవాలి
- బిజెపి నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు,జనవరి 31,(నవభూమి)::** గర్భిణీ మహిళల కోసం ప్రధానమంత్రి మాతృ వందనా యోజన సంక్షేమ పథకం ద్వారా గర్భిణీలకు నేరుగా బ్యాంక్ ఖాతాలో 5000 రూపాయలు వస్తాయని.. ఇది మహిళలకు గొప్ప వరం అని, నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “గర్భిణీ స్త్రీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు,తల్లి, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ మహిళ ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలి” అని సూచించారు.మొదటి బిడ్డకు ఈ పథకం వర్తిస్తుందనీ ఒకవేళ రెండవ బిడ్డ ఆడపిల్ల అయితే మాత్రమే లబ్ధి పొందవచ్చు అన్నారు .కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఇతర మాతృ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు అర్హులు కాదు,గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడీ కేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఏఎన్ఎం,ఆశ వర్కర్స్ దగ్గర అప్లికేషన్ ఫారం తీసుకుని, అవసరమైన ఆధార్,రేషన్ కార్డు,బ్యాంక్ ఖాతా, గర్భధారణ నమోదు ధృవీకరణ వంటి డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు. అలాగే, %ూవీవీవ్% అ ది . s ా ిర s ్ వెబ్‌సైట్%ష్ట్రజూం://జూఎఎజఎ.షఎ.ట్రశీజ.ఱఅ % లేదా యాప్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు కూడా చేయవచ్చని పేర్కొన్నారు.ఈ అర్హులైన గర్భిణీ స్త్రీలు తప్పకుండా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

**పెదవేగి, (నవభూమి):**ప్రజలు న్యాయం కోసం ఎంతో నమ్మకంతో పోలీస్ స్టేష న్‌కు వస్తారని, ఉత్తమ సేవలందించి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ అన్నారు. స్టేషన్‌కు వచ్చే వారిని మర్యాదగా పలకరించి, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని సూచించారు. జిల్లాలోని 36 మంది స్టేషన్ రైటర్లకు పెదవేగి లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో గురువా రం ఎస్పీ కిశోర్ మాట్లాడారు. ఆధునిక యుగం లో పోలీసుల విధి నిర్వహణ సవాళ్లతో కూడుకు ని ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుని విధులు నిర్వర్తిస్తే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని సి బ్బందికి సూచించారు. ఎస్‌హెచ్‌వో తర్వాత రైటర్లది ప్రధాన పాత్ర అని, వారికి ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రైటర్ల అనుసరించే విధానంపైనే స్టేషన్ ప్రతి ష్ఠ ఆధారపడి ఉంటుందన్నారు. ఫిర్యా దుదారులతో నడుచుకునే విధానంపైనే రైటర్ల సమర్ధత ఆధారపడి ఉంటుందని ఎస్పీ తెలిపారు. కేసుల విచారణలో సీసీటీవీల ప్రాధా న్యత, వాటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డీటీసీ ప్రిన్సిపాల్, జిల్లా ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు మాట్లాడు తూ రైటర్లకు ఆధునిక, సాంకేతిక విధానాలపై శిక్షణ ద్వారా మరింత మెరుగైన సేవలు అందిం చగలమన్నారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబ ర్చిన రైటర్లకు ప్రశంసా పత్రాలు అందించారు. డీటీసీ డీఎస్పీ సీహెచ్‌జీవీ.ప్రసాద్, సీఐ రామారావు, పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ, డీటీసీ ఎస్ఐలు ఎస్.శ్రీనివాసరావు, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# విశాఖ డెయిరీపై రైతులు కన్నెర్ర



**చోడవరం, (నవభూమి):** రైతుల నుంచి క్రమేపీ పాల సేకరణను తగ్గించాలని విశాఖ డెయిరీ యాజమాన్యం భావిస్తున్నట్టు తెలిసింది. ఆవు పాల సేకరణ ధరను నాలుగు నెలల క్రితం తగ్గించగా, కొద్ది రోజుల నుంచి ఆవు పాల సేకరణను కూడా తగ్గించేసింది. రైతులు ఆయా కేంద్రాలకు తీసుకువస్తున్న పాలలో లీటరుకు వంద మిల్లీలీటర్లను వెనక్కు ఇచ్చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. ఇంతటితో ఆగకుండా వారంలో ఒక రోజు ‘మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ హాలిడే’ (పాల సేకరణకు విరామం) ప్రకటించాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఇదే సమయంలో గేదె పాల సేకరణలో కూడా కోత విధించాలని నిర్ణయించినట్టు సమాచారం.పాల సేకరణ విషయంలో విశాఖ డెయిరీ యాజమాన్యం కొంతకాలంగా తీసుకుంటున్న నిర్ణయాలు తమకు ఇబ్బందిగా మారాయని పాల ఉత్పత్తిదారులు (రైతులు) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విశాఖ డెయిరీకి పాలు పోసే రైతులకు గతంలో పలు రకాల ప్రోత్సాహకాలు, రాయితీలు ఇచ్చేవారు. వీటిలో కొన్నింటికి మంగళం పలికింది. బోనస్‌లు తగ్గించివేయడంతోపాటు రైతు చనిపోతే బాధిత కుటుంబానికి ఇచ్చే సాయాన్ని కూడా కుదించారు. పశువుల దాణా, పశు గ్రాసం ధరలు పెరిగిపోయి, పశువుల పెంపకం భారంగా మారినప్పటికీ, కుటుంబానికి ఆర్థిక ఆసరాగా ఉంటుందన్న ఉద్దేశంతో రైతులు విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆవు పాలకు డిమాండ్ లేదంటూ రెండు నెలల నుంచి ఆవు పాలు సేకరణ ధరను లీటరుకు రూ.4 తగ్గించింది. ఇప్పుడు పాలసేకరణను తగ్గించింది. కేంద్రాలకు పాలు తీసుకువచ్చిన రైతులకు లీటరుకు వంద మిల్లీలీటర్ల చొప్పున సిబ్బంది తిరిగి ఇచ్చేస్తున్నారు. త్వరలో గేదె పాలకు కూడా ఇదే నిబంధనను అమలు చేస్తారని చెబుతున్నారు. అంతేకాక వారానికి ఒక రోజు పాలసేకరణను నిలిపివేయాలని భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఇంతకాలం తమ రెక్కల కష్టంతో వ్యాపారం చేసుకుంటూ లాభాలు గడించిన విశాఖ డెయిరీ యాజమాన్యం.. ఇప్పుడు పాల వ్యాపారంలో ఇబ్బందులు వస్తున్నాయని సాకులు చూపిస్తూ తమకు అన్యాయం చేయడం ఏమిటని పాల ఉత్పత్తిదారులు మండిపడుతున్నారు.